సాక్షి
జయశంకర్ భూపాలపల్లి

శనివారం | 27 | మే | 2023



టీఎస్ ఐసెట్ ప్రారంభం

ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ఈ విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు గాను టీఎస్ ఐసెట్ ప్రవేశ పరీక్ష శుక్రవారం ప్రారంభమైంది. - 10లో▸



అభివృద్ధి, సంక్షేమ పాలనే లక్ష్యం

అభివృద్ధి సంక్షేమ పాలనే సీఎం కేసీఆర్ లక్ష్యమని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. - 10లో▸

వాతావరణం

గరిష్ఠం/కనిష్ఠం
$41.0^0 / 27.0^0$

జిల్లాలో ఉదయం నుంచే ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయి. మధ్యాహ్నం వడగాలులు వీస్తాయి. రాత్రి ఉక్కపోతగా ఉంటుంది.

న్యూస్‌రీల్

ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలి



టేకుమట్ల (రేగొండ): మండలంలో ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని డీఆర్‌డీఓ పీడీ పురుషోత్తం కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను పది రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పైలెట్ దినోత్సవం



ములుగు: పైలెట్ వృత్తి కత్తిమీద సాములాంటిదని, నిత్యం ప్రమాదకర పరిస్థితుల్లో నిబద్ధతగా పనిచేస్తూ ప్రజల ప్రాణాలను రక్షిస్తారని 108 ములుగు , భూపాలపల్లి జిల్లాల మేనేజర్ మెరుగు నరేష్ అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో జాతీయ పైలెట్ దినోత్సవం సందర్భంగా కేట్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 108 అంబులెన్సుల నిర్వహణలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌ల పాత్ర ఎంతో ముఖ్యమైందో సరైన సమయంలో గమ్యానికి చేర్చే పైలట్ల పాత్ర కూడా అంతే ముఖ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో పైలెట్లు సాయిరెడ్డి, రాజు, అనిల్, శంకర్, సారంగం, రాజేందర్, రణధీర్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సీతక్క ఫ్లెక్సీ తొలగింపు



ఏటూరునాగారం: వాజేడు మండలం పరిధిలోని మండపాక వద్ద జీసీసీ ఆధ్వర్యంలో నూతనంగా ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్‌బంక్) శంకుస్థాపనకు మంత్రి సత్యవతిరాథోడ్, జెడ్పీ చైర్మన్ జగదీష్ తదితరులు హాజరు కాగా ములుగు ఎమ్మెల్యే సీతక్క ఫ్లెక్సీని భూమి పూజ వద్ద ఏర్పాటు చేశారు. భద్రాచలం నియోజకవర్గంలోకి వాజేడు మండలం వస్తుందని, అక్కడ భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్య ఫ్లెక్సీ ఏర్పాటు చేయకుండా సీతక్కది ఎలా ఏర్పాటు చేశారని అనడంతో దానిని జీసీసీ అధికారులు తొలగించారు.

క్రీడలతో స్నేహం బలపడుతుంది

ఏటూరునాగారం: క్రీడలతో స్నేహం బలపడుతుందని సర్పంచ్ ఈసం రామ్మూర్తి అన్నారు. మాజీ మంత్రి, సీబీఐ డైరెక్టర్ కాకులమర్రి విజయరామారావు జ్ఞాపకార్థం బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, ములుగు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా క్రికెట్ టెన్నీస్‌బాల్ టోర్నమెంట్‌ను శుక్రవారం జెడ్పీహెచ్‌ఎస్ క్రీడా మైదానంలో సర్పంచ్ బ్యాటింగ్ చేసి ప్రారంభించగా బీఆర్‌ఎస్ నాయకుడు కాకులమర్రి ప్రదీప్‌రావు బౌలింగ్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తి ఉండాలన్నారు. దివంగత మంత్రి విజయరామారావు దేశానికి ఎనలేని సేవలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాగర్, శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యుడు ఖలీల్, శివాలయం చైర్మన్ తాడూరి రఘు, నాయకులు పెండ్యాల ప్రభాకర్, ఎజాజ్, భాస్కర్‌రావు, మేనేజ్‌మెంట్ కన్నెబోయినాజు, వహీద్, బండారి లక్కి, గాయాజ్, నారా ప్రశాంత్, నూతి గణేష్, భాస్కర్, లక్ష్మణ్, గద్దల నవీన్, చీర్ల వెంకట్‌రెడ్డి, మానగాని ప్రశాంత్, సాంబ, చిక్కుల్ల వినోద్, కయ్యూమ్, సద్దాం, సందీప్, దేవేందర్, దడిగల లక్ష్మణ్, విక్కి పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లతో ప్రభుత్వం కుమ్మక్కు

ములుగు రూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటను దోచుకునేందుకు రైస్ మిల్లర్లతో కుమ్మక్కయిందని భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులను కాపాడాల్సిన ప్రభుత్వం కమీషన్లకు కక్కుర్తి పడి ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు.

మత్తు చిత్తు!



- 14 సంవత్సరాల నుంచి 20 ఏళ్ల లోపు వారే ఎక్కువ
- తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిలిస్తున్న కొడుకులు
- భూపాలపల్లి, కాటారం, మహదేవపూర్ మండలాల్లోనే అధికం

కాళేశ్వరం: జిల్లాలోని ఓ మండలానికి చెందిన 15 ఏళ్ల ఓ బాలుడు 10వ తరగతి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నాడు. పాఠశాలకు సరిగ్గా వెళ్లేవాడు కాదు. ఒక్కడే సంతానం కావడంతో ఇంట్లో తల్లిదండ్రులు ఉన్నంతలో గారాభంతో ఏదీ లేదనకుండా కొనిచ్చేవారు. దానికి తోడు చెడు స్నేహాలు పెరిగాయి. దీంతో ఆ బాలుడు మద్యం, సిగరేట్‌తో పాటు మత్తుకు అలవాటు పడ్డాడు. తల్లిదండ్రులు ఎన్నిసార్లు చెప్పిన పెడచెవిన పెడుతూ బడి మానేశాడు. మత్తుతో ఎంజాయ్ చేసి భవిష్యత్ అంధకారం చేసుకున్నాడు.

అతీ గారాభమే..

చిన్న వయస్సు నుంచే తమ పిల్లలను తల్లిదండ్రులు స్వేచ్ఛగా వదిలేస్తున్నారు. అతి గారాభంతోనే పిల్లలు చెడిపోతున్నారు. పిల్లలు రాత్రయ్యే వరకు ఎక్కడికి వెళ్లారు.. ఎవరితో తిరిగారు.. ఏమీ చేస్తున్నారు.. అని పేరెంట్స్ వాకబు చేయడం లేదు. దీంతో అమ్మనాన్నలు తమ వైపు చూడడం లేదని పిల్లలు భయాన్ని వదిలేసి యథేచ్ఛగా తిరుగుతున్నారు. జిల్లా వ్యాప్తంగా భూపాలపల్లి, గణపురం, మహాముత్తారం, కాటారం, మహదేవపూర్, కాళేశ్వరం లాంటి మండలాల్లో 14 ఏళ్ల పిల్లల నుంచి 20 ఏళ్ల యువత వరకు మద్యం, సిగరేట్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి బానిసలుగా మారి జీవితాన్ని చేతులార నాశనం చేసుకుంటున్నారు. పిల్లలపైన తల్లిదండ్రులు ఓ కన్నేసి ఉంచాలి కానీ వారిని ఇష్టారీతిన వదిలేయడంతో పిల్లలు చెడు స్నేహాలు చేస్తూ అడ్డదార్లు తొక్కుతున్నారు.

దుకాణాల్లో లభించే..

ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో గ్రామాల్లో ఇతర పట్టణాల నుంచి చదువుల కోసం వెళ్లి వచ్చిన వారు గంజాయి, ఇతర మత్తు పదార్థాల లాంటి మత్తును కవర్లలో వేసి పీల్చుతున్నారు. స్థానికంగా కొన్ని దుకాణాల్లో లభించే వుడ్ అతలికించే పేస్టు, రబ్బరు అతికించే లోషన్స్ లాంటి వాటితో రహస్య ప్రదేశాలకు వెళ్లి మత్తును కవర్ల ద్వారా పీల్చి ఆస్వాదిస్తున్నారు. కొంత మందికి గంజాయి కూడా లభించడంతో ఎంజాయ్ చేస్తున్నారు. అవి లభించని సమయంలో పిల్లలు విచక్షణ కోల్పోతూ ఏమి చేస్తున్నది వారికి అర్థం కాకుండా పోతుంది. ఆత్మహత్యలకు పాల్పడతున్నారు. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిలిస్తున్నారు. చిన్న వయస్సులోనే పిల్లలు తమ భవిష్యత్‌ను ఛిద్రం చేసుకుంటున్నారు.

అప్పట్లో కౌన్సెలింగ్..

గతంలో పోలీసులు మహదేవపూర్, కాటారం భూపాలపల్లి మండలాల్లో యువత గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడినవారికి పోలీసు స్టేషన్‌లకు పిలిచి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్‌లు ఇచ్చారు. కొందరిపైన కేసులు కూడా నమోదు చేసేవారు. అయినా తీరు మారడం లేదని తెలిసింది.



కాళేశ్వరం అడవిలో వాడి పడేసిన కవర్లు



మత్తుకు వాడే రబ్బరు అతికించే లోషన్

ఇలా అరికట్టవచ్చు..

ఇలాంటి మత్తుకు వాడే కొన్ని లిక్విడ్‌లు, పేస్టులు, లోషన్స్ విక్రయించే దుకాణాల్లో తరుచూ పోలీసులు తనిఖీలు చేయాలి. ఎవరికి విక్రయిస్తున్నది తెలిసేలా రిజిస్టర్ మెంటన్ చేయాలి. ఐడెంటిటి ఉన్న వారికి మాత్రమే ఇవ్వాలి. పిల్లలకు విక్రయించరాదు. తల్లిదండ్రులు తరచూ పిల్లలపైన కన్నేసి ఉంచాలి. సెల్‌ఫోన్స్ చెక్ చేస్తుండాలి. ఎవరితో చాటింగ్, మాట్లాడుతున్నది చూడాలి. ఇలా చేస్తే యువతను బానిసలు కాకుండా కొంతైన అరికట్టడానికి ప్రయత్నం చేయాలి.

నా దృష్టికి రాలేదు..

మహదేవపూర్ సర్కిల్ పరిధిలో మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారు ఉన్నట్లు నా దృష్టికి రాలేదు. సర్కిల్ పరిధిలో అలాంటి వారు ఎవరూ లేరు.

- కిరణ్, సీఐ, మహదేవపూర్

పాలిసెట్‌లో 82శాతం అర్హత



అభిలాష్



సిద్ధార్థ



కొత్త సాయినిక్షిత

భూపాలపల్లి అర్బన్: పాలిసెట్ ఫలితాల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు 83 శాతం అర్హత సాధించారు. ఈ నెల 17న నిర్వహించిన ప్రవేశ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 1,023 మంది హాజరు కాగా శుక్రవారం విడుదలైన ఫలితాల్లో 82శాతం అర్హత సాధించినట్లు పరీక్ష కన్వీనర్ గోవర్దన్ తెలిపారు.

- పట్టణంలోని భాస్కర్‌గడ్డలో నివాసం ఉండే పుల్ల అభిలాష్ పాలిసెట్ ఫలితాల్లో 112 ర్యాంకు సాధించాడు. తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా తల్లి వ్యవసాయం చేసుకుంటూ కుమారుడిని చదివిస్తోంది.
- కృష్ణకాలనీలో నివాసం ఉంటున్న రాంమోహన్ కుమారుడు కోసరి సిద్ధార్థ పాలీసెట్ ఫలితాల్లో 108 ర్యాంకు సాధించాడు. భవిష్యత్‌లో కంప్యూటర్ ఇంజనీర్ కావడమే లక్ష్యమన్నారు.
- భూపాలపల్లి పట్టణంలోని రెడ్డికాలనీలో నివాసం ఉంటున్న కొత్త శోభన్‌రెడ్డి, సరితారాణి దంపతుల కుమార్తె సాయి నీక్షిత పాలీసెట్ ఫలితాల్లో 101 ర్యాంకు వచ్చింది. భవిష్యత్‌లో సివిల్స్‌పై దృష్టి పెడుతానన్నారు.

కాటారం పాలిటెక్నిక్‌కు ఎన్‌బీఏ గుర్తింపు

కాటారం: కాటారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బీఏ) గుర్తింపు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గోవర్దన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా ప్రమాణాలు, ప్రయోగశాలలు, వసతులు, బోధన సిబ్బంది విద్యార్హతలు, ఐదేళ్లలో విద్యార్థులు సాధించిన ఫలితాలు, సాధించిన ఉద్యోగాలను ఎన్‌బీఏ బృందం పరిశీలించినట్లు పేర్కొన్నారు. డిప్లొమా ఇన్ ఈసీఈ, డిప్లొమా ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలకు మూడేళ్ల పాటు గుర్తింపు వచ్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ గుర్తింపుతో కళాశాలలో చదివే విద్యార్థుల సర్టిఫికెట్‌కు మంచి గుర్తింపు ఉంటుందన్నారు.

సంఘాల ఐక్యతతోనే మెరుగైన వేతన ఒప్పందం



మాట్లాడుతున్న మంద నర్సింహారావు

భూపాలపల్లి రూరల్: కార్మిక సంఘాల ఐక్యతతోనే మెరుగైన కార్మికులకు వేతనాలు పెరిగాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు అన్నారు. శుక్రవారం కెటికె 5వ గనిలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో నర్సింహారావు హాజరై మాట్లాడారు. జీతం 24 శాతం అలవెన్స్ పెరుగుదల తోపాటు హెచ్‌ఆర్‌ఏ 85 శాతం పెరుగుదలతో కార్మికులకు మేలే జరిగిందన్నారు. హెచ్‌ఎంఎస్ యూనియన్ నాయకులు ద్వంద వైఖరిని మానుకోవాలని, కార్మికులకు వాస్తవాలు చెప్పాలన్నారు. దిగిపోయిన కార్మికుల పెన్షన్ మెడికల్ స్కీం సవరించుకోవాలని పెన్షన్ ట్రస్ట్ బోర్డులో అగ్రిమెంట్‌లో రాసుకున్న తర్వాతనే సీఐటీయూ ఒప్పుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరుగనున్నాయన్నారు. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ నాయకులు ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ కలెక్టర్‌గా ఉమాశంకర్ ప్రసాద్



అసిస్టెంట్ కలెక్టర్‌ను సన్మానిస్తున్న ధర్మకర్త సమ్మయ్య

భూపాలపల్లి రూరల్: ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఉమా శంకర్ ప్రసాద్ ఐఏఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా శుక్రవారం విధుల్లో చేరారు. జిల్లాలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన అసిస్టెంట్ కలెక్టర్‌ను టీ.ఎస్.దివాకార, అడిషనల్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, సీఓ సామ్యూల్, డీఆర్డీఓ పురుషోత్తం, డీఏఓ.విజయ భాస్కర్, డీపీఓ ఆశాలత, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, డిప్యూటీ సీఈఓ రఘువరన్, డీఎల్‌పీఓ. సుధీర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కాళేశ్వరాలయంలో పూజలు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వరముక్తీశ్వరస్వామిని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్ దర్శించుకున్నారు. శుక్రవారం ఆయన ఆలయానికి రాగా ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మకర్త అడప సమ్మయ్య ఆయనకు కండువాతో సన్మానించారు.

వచ్చే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న కీర్తిరెడ్డి

టేకుమట్ల(రేగొండ): బీజేపీ కార్యకర్తలు రానున్న ఎన్నిలకు సిద్ధంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో మండల కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ మరో ఐదు నెలలో ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని, దీని కోసం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని పలు సమస్యలపై తీర్మానం తీశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నెంపల్లి పాపయ్య, మండల ఇన్‌చార్జ్‌లు చాడ రఘునాథ్‌రెడ్డి, చదువు రాంచంద్రారెడ్డి, లింగంపల్లి ప్రసాద్‌రావు, ఏడునూతుల నిషిధర్‌రెడ్డి, వేణురావు, అశోక్, రాజు, కిరణ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

భూపాలపల్లి రూరల్: వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు అన్నారు. శుక్రవారం 3వ, 21వ వార్డులో వెంకటరాణి స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటరాణి పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రహదారులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, డ్రైయినేజీల్లో పూడిక మట్టిని తీసే పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కమిషనర్ అనిల్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, వార్డుల అధ్యక్షులు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు, కార్యకర్తలు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు



అవగాహన కల్పిస్తున్న అధికారులు

కన్నాయిగూడెం: ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు వస్తాయని ఏటూరునాగారం వ్యవసాయ ఏడీఏ శ్రీధర్ శ్రీధర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు కలిసి రైతులకు ఆయిల్‌పామ్ సాగు విధానం, పంటలో వచ్చు తెగుళ్లు, లాభాల గురించి అవగాహన కలిపించారు. రైతులు లాభాలు వచ్చే పంటలను మాత్రమే సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ జైసింగ్, ఉద్యాన వన శాఖ అధికారి వేణు మాధవ్, ఏఈఓ కళ్యాణి, కే ఎస్ బయోసైన్స్ సంస్థ ప్రతినిధులు శివ కృష్ణ, అనిరుద్, అఖిల్ రైతులు పాల్గొన్నారు.

ప్రణాళిక ఏది?

- మహాజాతర తేదీలు ప్రకటించి మూడు వారాలు
- సమీక్ష సమావేశం నిర్వహించని మంత్రులు, అధికారులు
- ఈసారైనా జాతరకు ముందుగా పనులు పూర్తయ్యేనా..?



ఎస్ఎస్‌తాడ్వాయి: 2024 ఫిబ్రవరిలో జరుగనున్న మేడారం సమ్మక్క- సారలమ్మ మహాజాతర తేదీలను పూజారులు ప్రకటించి మూడు వారాలు గడిసినా.. జాతర అభివృద్ధి పనులపై ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో ఒకసారి కూడా సమీక్ష సమావేశం నిర్వహించిన దాఖలాలు లేవు. మహాజాతరకు తొమ్మిది నెలల సమయం మాత్రమే ఉంది. ఈసారి మహాజాతరకు ముందస్తుగానే అభివృద్ధి పనులకు నిధుల మంజూరు కోసం ఆయా శాఖల వారీగా ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి సమర్పించేందుకు కసరత్తు చేస్తున్నామని జిల్లా అధికారులు చెబుతున్నారనే తప్ప ఇప్పటి వరకు జాతరలో భక్తుల సౌకర్యార్థం చేపటాల్సిన అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదలను తయారు చేసేందుకు అధికారులు మేడారంలో క్షేత్ర స్థాయిలో పర్యటించిన దాఖలాలు కనిపించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈసారైన జాతరకు ముందుగా నిధులు మంజూరై పనులు ముందస్తుగా పూర్తయ్యేనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

అభివృద్ధి పనులపై సమీక్ష ఏది...?

మేడారం మహాజాతర తేదీలను ప్రకటించిన తర్వాత అభివృద్ధి పనులపై ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం నిర్వహించలేదు. జాతర అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదనలు రూపొందించాలని జిల్లా ఉన్నతాధికారి ఆయా శాఖల అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. కానీ తేదీలు ప్రకటించి మూడు వారాలవుతున్న జాతరలో భక్తుల సౌకర్యార్థం చేపటాల్సిన అభివృద్ధి పనులపై రివ్యూ కూడా నిర్వహించిన పాపాన పోలేదు. ఆయాశాఖల ఇంజనీరింగ్ అధికారులు మేడారంలో పర్యటించి భక్తులకు కావాల్సిన సౌకర్యాలపై క్షేత్ర స్థాయిలో పర్యటించిన నాథులే లేరు.

ముందస్తు పూర్తయ్యేనా..?

మహాజాతరలో అభివృద్ధి పనులు ఈసారైన ముందస్తుగా పూర్తయ్యేనా అనే సందేహాలు భక్తుల్లో వ్యక్తమవుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచికొని జాతరలో అభివృద్ధి పనులను ముందస్తుగా చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగం సమాలోచనలు చేస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు డిసెంబర్‌లో జరుగనున్నాయి. దీంతో జిల్లా అధికారులు రెండు మూడు నెలల నుంచే ఎన్నికల బిజీలో ఉన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిల్లా అధికారులు జాతర అభివృద్ధి పనులపై దృష్టి సారించడం తోపాటు ప్రభుత్వం నుంచి త్వరగా నిధులు మంజూరైతే ముందుస్తుగా పనులు చేపట్టే ఆస్కారం ఉంది. ఏమాత్రం నిధుల మంజూరులో ఆలస్యం జరిగినా ఎన్నికల తరుణంలో జాతర అభివృద్ధి పనులు పూర్తవ్వడం అసాధ్యమని పూజారులు, భక్తులు అభిప్రాయపడుతున్నారు.

ఈసారి అధిక సంఖ్యలో భక్తులు..

2024 ఫిబ్రవరిలో జరిగే మహాజాతరకు భక్తులు కోటి మందికిపైగా తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. 2022 మహాజాతర సమయంలో చైనా దేశంలో కరోనా వ్యాప్తి చెందింది. దీంతో ఇతర దేశాల నుంచి భక్తులు మేడారానికి రాలేకపోయ్యారు. జాతర అనంతరం దేశ వ్యాప్తంగా కరోనా వ్యాప్తి చెందింది. కరోనా సమయంలో మేడారానికి రాలేకపోయిన భక్తులు ఈసారి మహాజాతరకు దేశ నలుమూలల నుంచి హాజరయ్యే అవకాశం ఉంది. పెద్ద మొత్తంలో భక్తులు హాజరు కావడంతో వారికి తగినట్టుగా ఏర్పాట్లు చేపట్టాల్సి ఉంది. ఇప్పటి నుంచే మహాజాతర అభివృద్ధి పనులపై అధికారులు మేల్కొంటేనే జాతర సక్సెస్ కానుంది. ఇటు ఎన్నికల బీజీ, అటు జాతర సమయం దగ్గరపడడం భక్తులకు సౌకర్యాల లేమీతో ఇబ్బందులు తలెత్తెనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

నిప్పంటుకుని పొలాలు దగ్ధం

మల్హర్: నిప్పంటుకొని వరి పంట పొలాలు దగ్ధమైన ఘటన మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రంగు సంపత్ 2 ఎకరాలు, మంథని సారయ్య 2 ఎకరాలు, తోట రమేష్ 2 ఎకరాలు పంటలు సాగు చేశారు. అలాగే కామ వెంకటేష్ ఎకరం పొలాలని చెందిన మేల్ వడ్ల కుప్పను ఖాళీ ప్రదేశంలో ఆరబోశాడు. శుక్రవారం అకస్మాత్తుగా పంటలకు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. మంటలను ఆర్పేందుకు రైతులు ప్రయత్నం చేసి విఫలమయ్యారు. దీంతో చేతికందిన పంట పూర్తిగా కాలిపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



మంటలను ఆర్పుతున్న రైతులు



గోదావరి తీరం.. బంగారు వర్ణం!

మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమం గోదావరి తీరం శుక్రవారం సాయంత్రం బంగారు వర్ణంగా మారింది. ఉదయం 8 గంటల నుంచి సూరీడు భగభగ మండుతూ నిప్పులు కక్కగా సాయంత్రం 7 గంటలకు ఆకాశం అంతా నిర్మలంగా మారింది. సూర్యాస్తమయ సమయంలో గోదావరి తీరం బంగారు తీగవర్ణంగా మారి చూపరులకు దర్శనమిచ్చింది. **- కాళేశ్వరం**

ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ప్రోత్సహించాలి

● చాంబర్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి



క్యాంపులో మాట్లాడుతున్న బొమ్మినేని రవీందర్‌రెడ్డి

వరంగల్: ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసే ఔత్సాహికులకు బ్యాంకులు రుణాలు అందించి పోత్సాహించాలని వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం వరంగల్ లక్ష్మీపురంలోని చాంబర్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మెగా క్రెడిట్ క్యాంపులో ఎస్ఎస్ఎంఈ, అగ్రి బిజినెస్, ఉత్పత్తులపై అవగాహన సదస్సు వ్యాపారులతో నిర్వహించారు. ఈ సదస్సులో ఇండియన్ బ్యాంక్ జీఎం శ్రీనివాసరావు, చీఫ్ మేనేజర్ పి.రమేష్‌చంద్ర మాట్లాడుతూ.. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రుణాలు, సబ్సిడీలను వివరించారు.ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యాపారస్తులకు బ్యాంకులు అందించే వివిధ స్కీములను, సేవలను వినియోగించుకోవాలని సూచించారు. బ్యాంక్ జోనల్ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా 50 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. యూనిట్ కాస్ట్ రూ.12లక్షల నుంచి రూ.కోటి వరకు ఉంటుందని, ఈ పథకం గొల్ల కురుమలతో పాటు అన్ని సామాజిక వర్గాలకు వర్తింస్తుందన్నారు. పీఎంఈజీపీ కింద రూ.50లక్షలు ఉత్పత్తి రంగానికి, సేవా రంగానికి రూ.25 లక్షల వరకు గ్రామీణ ప్రాంత పరిశ్రమలకు అందిస్తున్నట్లు తెలిపారు. 35 శాతం సబ్సిడీ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళలకు, 25శాతం సబ్సిడీ పురుషులకు లభిస్తుందన్నారు. వ్యాపారులు పరిశ్రమలు స్థాపించి నలుగురికి ఉపాధి కల్పిస్తూ దేశ ఆర్థిక అభివృద్ధికి భాగస్వాములు కావాలని సూచించారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు వ్యాపారస్తులకు తక్కువ వడ్డీతో నామినల్ ప్రాసెసింగ్ చార్జీలతో అతి తక్కువ సమయంలో ఇండియన్ బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నామని, మా బ్యాంకు సేవలు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో చాంబర్ ఉపాధ్యక్షుడు మొగిలి చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లే సంపత్, కాటన్ సెక్షన్ అధ్యక్షుడు చింతలపల్లి వీరారావు, కట్కూరి నాభూషణం, రాజేష్, కరాణి, సురేందర్, సుదర్శన్‌రెడ్డి, సత్యనారాయణ, హరినాథ్, రాజేశ్వరరావు, సంపత్, సత్యనారాయణ, పుప్పాల యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి చికెన్ సెంటర్
కిషన్‌పుర, హన్మకొండ
హోల్‌సేల్ రేటు
బ్రాయిల్ ఉతికి రేటు
స్కిన్‌లెస్ ఉతికి రేటు
Cell: 9989299661

పొగ, దుమ్ము, ధూళి

● పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఇటుకబట్టీలు
● అనుమతులు లేకుండానే ఏర్పాటు
● రహదారులకు ఆనుకుని నిర్వహణ
● ఇబ్బందులు ఎదుర్కొంటున్న జనం
● పట్టించుకోని అధికారులు



రోడ్డుకు ఆనుకొని ఉన్న ఇటుకబట్టీలు

ఖిలా వరంగల్: పచ్చని పంటపొలాలు ఇటుకబట్టీలకు కేంద్రంగా మారుతున్నాయి.. మైనింగ్, రెవెన్యూ శాఖల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా బట్టీలు ఏర్పాటు చేస్తూ.. కాలుష్యానికి కారణమవుతున్నారు. కాలుష్యంతోపాటు, పొగ, దుమ్ముతో ఊపిరాడక జనాలు రోగాలబారిన పడుతున్నా.. సంబంధిత అధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్లపక్కనే బట్టీలు ఏర్పాటు చేయడంతో వాహనదారులు సైతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇదిలా ఉండగా.. ధరల నియంత్రణ లేకపోవడంతో ఇటుకల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకపోయాయి. దీనితో పేదలకు సొంత ఇంటి కల నెరవేరే పరిస్థితి లేదు. రెండు వేల ఇటుకలకు సుమారు రూ.15వేల నుంచి రూ.17వేల ధర పలుకుతోంది. వాటికి ప్రత్యామ్నాయంగా సిమెంట్, ఫ్లైయాష్ ఇటుకలు అందుబాటులోకి వచ్చినా మట్టి ఇటుకలపైనే జనం ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.

జోరుగా వ్యాపారం

ప్రధానంగా నగరానికి ఆనుకొని ఉన్న దూపకుంట, నక్కలపల్లి, గుంటూరుపల్లి, గాడిపల్లి, బొల్లికుంట గ్రామీణ పరిసరాల్లో వందలాది బట్టీలను వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా ఏర్పాటు చేశారు. మట్టి ఇటుకకు డిమాండ్ ఉండటంతో బట్టీలు గత రెండేళ్లుగా పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. మట్టి ఇటుక ఒక్కటి ప్రస్తుతం రూ.8 వరకు ధర పలుకుతోంది. మట్టి ఇటుకలు వినియోగించడం వల్ల చల్లధనం, పటిష్టత ఎక్కువగా ఉంటుందనే విశ్వాసంతో ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు.

కాలుష్యంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి

ఇటుక బట్టీల కోసం చెరువులు, ప్రభుత్వ భూముల్లో రాత్రికి రాత్రే మట్టి తవ్వకాలు ఇష్టానుసారంగా చేపడుతున్నారు. అనుమతులు లేకుండా బట్టీలకు అగ్గిపెడుతున్నారు. పొగ దుమ్ము, దూళితో స్థానిక ప్రజలకు ఊపిరాడక ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. నగరానికి దూరంగా నిర్జీవ ప్రదేశాల్లో నిబంధనల ప్రకారం నిర్వహించాల్సిన బట్టీలు మైనింగ్ అధికారులు అనుమతుల పొందకుండానే గ్రామ సమీపంలోనే ఏర్పాటు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బట్టీల్లో బాలకార్మికులు..?

ఇటుక బట్టీల్లో మహిళలు బాలకార్మికులతో కలిసి పనిచేస్తున్నట్లు సమాచారం. బట్టీలపై కార్మిక శాఖ దాడులు చేసి వ్యాపారులపై కేసులు పెట్టినా తీరు మారడంలేదనే ఆరోపణలున్నాయి. మహిళలు, బాలకార్మికులకు తక్కువ వేతనం ఇచ్చి ఎక్కువగా పనిచేయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతోపాటు బట్టీలకు రెవెన్యూ, నగరపాలక సంస్థ, పంచాయతీ, కార్మిక శాఖ, మైనింగ్, పరిశ్రమల శాఖ, అగ్నిమాపక శాఖల నుంచి అనుమతులు ఉండాలి. కానీ, అధికారుల కనుసన్నల్లో వ్యాపారం సాగడంతో అనుమతులు ఉన్నాయంటూ నిర్వాహకులు బుకాయిస్తున్నారు. తనిఖీలు చేసి బట్టీ యజమానులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలి



నిరసన ప్రదర్శనలో ఎల్ఐసీ ఉద్యోగులు

హన్మకొండ: మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ మహిళా డివిజన్ కన్వీనర్ సి.హెచ్.మాధవి డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని ఎల్ఐసీ డివిజన్ (ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలు) కార్యాలయం నుంచి అంబేడ్కర్ కూడలి వరకు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎల్ఐసీ ఉద్యోగులు ర్యాలీ తీసి బుద్ధ వనం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ.. దేశానికి ప్రాతినిథ్యం వహిస్తూ ప్రపంచ స్థాయి పోటీల్లో రాణిస్తూ పతకాలను సాధించి, దేశ కీర్తి ప్రతిష్టలను చాటుతున్న మహిళా రెజ్లర్లతో ఎంపీ బ్రిజ్ భూషణ్ వ్యవహరించిన తీరు సిగ్గుచేటని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రజలను కాపాడాల్సిన పార్లమెంట్ సభ్యుడు బ్రిజ్ భూషణ్ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడడం అత్యంత దుర్మార్గమన్నారు. ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. మహిళా రెజ్లర్ల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ డివిజన్ అధ్యక్షురాలు బి.కల్యాణి మాట్లాడుతూ మహిళా క్రీడాకారులలు తమకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఢిల్లీ నడిబొడ్డులో ధర్నా చేస్తుంటే కేంద్ర ప్రభుత్వ పెద్దలు స్పందించకపోవడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. కార్యక్రమంలో యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మర్రి ప్రభాకర్, యూనియన్ నాయకులు రేష్మ, ఆర్.వి.ఏ.ఎల్..శారద, సంధ్య, అమ్మాజీ, కవిత, రవిరాజ్, లీలా కుమారి పాల్గొన్నారు.

గర్భిణి అదృశ్యం



పావని, చిట్టితల్లి (ఫైల్)

నల్లబెల్లి: వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన నిండుచూలాలు (తొమ్మిది నెలల గర్భిణి) నాన బోయిన పావని(28), ఆమె కుమార్తె చిట్టితల్లి (01) ఈ నెల 24 నుంచి కనిపించడంలేదని ఎస్సై నైనాల నగేష్ శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. లెంకాలపల్లికి చెందిన పావని ఆస్పత్రికి వెళ్తానని చెప్పడంతో భర్త కిరణ్ ద్విచక్రవాహనంపై పావనితోపాటు కుమార్తె చిట్టితల్లిని నల్లబెల్లి బస్టాండ్ ఆవరణలో 24వ తేదీన ఉదయం 11 గంటలకు వదిలి వెళ్లిపోయాడు. ఆస్పత్రికి వెళ్లిన వారు సాయంత్రానికి ఇంటికి రాలేదు. బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ తెలియలేదు. దీంతో పావని భర్త కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

టీఎస్ ఐసెట్ ప్రారంభం



పరీక్ష అనంతరం కేంద్రం నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని వివిధ కళాశాలల్లోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ఈ విద్యాసంవత్సరం (2023–24)లో ప్రవేశాలకుగాను టీఎస్ఐసెట్ ప్రవేశపరీక్ష శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9 పరీక్షా కేంద్రాల్లో ప్రారంభమైంది. ఒక్క నిమిషం నిబంధనతో విద్యార్థులు పరీక్షాకేంద్రాలకు ముందుగానే చేరుకున్నారు. మొదటి సెషన్ ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12–30గంటల వరకు నిర్వహించారు. అయితే 2,101 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సిండగా 1,952మంది (92.09శాతం) హాజరయ్యారని టీఎస్ ఐసెట్ కన్వీనర్ కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రొఫెసర్ వరలక్ష్మి తెలిపారు. రెండో సెషన్ మధ్యాహ్నం 2–30గంటల నుంచి సాయంత్రం 5గంగల వరకు నిర్వహించారు. 2,100మందికి అభ్యర్థులకు గాను 1,960మంది విద్యార్థులు (93.3శాతం) హాజరయ్యారు. ఇదిలా ఉండగా నర్సంపేటలోని పరీక్షాకేంద్రంలో మొదటి సెషన్‌లో 154మందికి గాను 141 (91.6శాతం)హాజరుకాగా.. రెండో సెషన్‌లో153మందికిగాను 142మంది (92.8శాతం) హాజరయ్యారు. పలు పరీక్షాకేంద్రాలను డిజిటల్ అయాన్, జయ ఇన్‌స్టిట్యూట్, వశిష్ట టెక్నాలజీస్, మోక్షిత కంప్యూటర్స్, చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ పరీక్షాకేంద్రాలను టీఎస్ ఐసెట్ కన్వీనర్ ఆచార్య వరలక్ష్మి సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. నేడు(శనివారం)కూడా రెండు సెషన్లలో టీఎస్ ఐసెట్ నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా.. టీఎస్ ఐసెట్ తొలిరోజు ప్రవేశపరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం సెట్‌ను రాష్ట ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి టీఎస్ఐసెట్ చైర్మన్ కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్‌తో కలిసి కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాలలోని టీఎస్ఐసెట్ కార్యాలయంలో ఎంపిక చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాస్‌రావు, ఆచార్య అమరవేణి, ఆచార్య నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పాలనే లక్ష్యం



పెద్దవంగర సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

● మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పెద్దవంగర: అభివృద్ధి సంక్షేమ పాలనే సీఎం కేసీఆర్ లక్ష్యమని, పాలకుర్తి నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని రాష్ట మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో చిట్యాల, బొమ్మకల్లు, ఎంపీటీసీ పరిధిలోని గ్రామాలతో పాటు పోచంపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద ఫంక్షన్‌హాల్‌లో గంట్లకుంట, పోచంపల్లి, కాన్వాయిగూడెం ఎంపీటీసీల పరిధిలోని గ్రామాల ప్రజలతో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆయా కార్యక్రమంల్లో మంత్రి దయాకర్‌రావు ప్రసంగించారు. రాజకీయలకు అతీతంగా అన్ని వర్గాలకు అర్హతే ప్రామాణికంగా సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటిలో సంక్షేమ వెలుగులు వెల్లివిరుస్తున్నాయని పేర్కొన్నారు. ఓర్వలేకనే కాంగ్రెస్, బీజేపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి సాయం, ఉచిత విద్యుత్‌గిట్టుబాటు ధర కల్పిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని చెప్పారు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ.. బీజేపీ కాంగ్రెస్ ఉచ్చులో పడొద్దన్నారు. దాదాపు 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని, బీజేపీ పాలిత రాష్ట్రాలో సంక్షేమ పథకాలు ఎక్కడ అమలుకు నోచుకోవడంలేదని తెలిపారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉషాదయాకర్‌రావు, ఎంపీపీ రాజేశ్వరి, జెడ్పీటీసీ జ్యోతిర్మయి, వైస్ ఎంపీపీ కల్పన, నాయకులు ఈదురు ఐలయ్య, రామచంద్రయ్య శర్మ, జాటోతు నెహ్రూ నాయక్, కేతిరెడ్డి సోమనర్సింహారెడ్డి, పాలకుర్తి యాదగిరి రావు, శ్రీరాం సంజయ్, బొమ్మెరబోయిన రాజు యాదవ్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



వినతి పత్రం అందజేస్తున్న యూనియన్ బాధ్యులు

హన్మకొండ: టీఎస్ ఎన్పీడీసీఎల్ విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్ యూఈఈయూ) రాష్ట అధ్యక్షుడు కె.ఈశ్వర్ రావు డిమాండ్ చేశారు. హనుమకొండ నక్కలగుట్టలోని టీఎస్ ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో హెచ్ఆర్‌డీ సీజీఎం ప్రభాకర్‌ను కలిసి వినతి పత్రం అందించినట్లు శుక్రవారం ఆయన తెలిపారు. ఎన్పీడీసీఎల్ యాజమాన్యం వెంటనే సమస్యలు పరిష్కరించాలని లేనిఎడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఖాళీ పోస్టులను ఆర్టిజన్‌లతో భర్తీ చేయాలని, ఆర్టిజన్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పీసురేటు కార్మికులకు కనీస వేతనాన్ని, అన్‌మ్యాన్ డిస్ట్రిబ్యూషన్ కార్మికులకు స్కిల్డ్ వేతనాన్ని చెల్లించాలని కోరారు. నిలిచిపోయిన పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయాలని, 2011 జేఎల్ఎంలకు ఏరియర్స్ ఇవ్వాలని కోరడంతో పాటు 26 డిమాండ్లు పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు వివరించారు. కార్యక్రమంలో టీఎస్‌యూఈఈయూ ఎన్పీడీసీఎల్ శాఖ గౌరవ అధ్యక్షుడు జి.ప్రభాకర్ రెడ్డి, రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ నలవాల స్వామి, డిస్కం అధ్యక్షుడు జి.ఆంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకట రాజు, ప్రధాన కార్యదర్శిఎం.ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్లు జి.శివ కృష్ణ, నాయకులు కొలగని రమేష్, బి.సుదర్శన్ వర్మ, శ్రీనివాసరావు, గంటా శ్రీనివాస రావు, వెంకటేష్, శ్రీనివాసరావు, రాఘవేంద్రరావు, శేఖర్, తిరుపతి, గోవర్ధన్ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

GOLDEN OFFER
■120 Sq.Yds ప్లాట్లలో 640 Sft తో 14 పండ్ల మొక్కలు కల్గిన ఫామ్ హౌజ్, ఫర్నీచర్ అమ్మబడును. బుక్ చేసుకున్నవారికి 1 Lakh worth గోల్డ్ ఫ్రీ. సెల్: 9390111828. [WA-6972]

PLOT FOR SALE
■ములుగు జిల్లాలోని ఏకైక DTCP లేఅవుట్ జవహర్‌నగర్ టోల్‌గేట్ ఆనుకొని ఉన్న ప్లాట్ల కోసం సంప్రదించండి: 9154047148. [WA-6971]

■Kazipet, Diesel Colony, Back side of Prasad Hospital, West Face, 249 sq yds (28x80) with G+2 Building Permission. Direct Owner. Ph : 9912345659 [HA-3224]

HOUSE FOR SALE
■GWMC అప్రూవ్డ్ లేఅవుట్ చింతగట్టు హన్మకొండలో విల్లా ప్లాట్లు 4 BHK డూప్లెక్స్ హౌజెస్ 3 BHK ఇండిపెండెంట్ హౌజింగ్ ప్రాజెక్ట్‌లో బుకింగ్స్ ప్రారంభమైనవి. శ్రీనివాస్– 8978638094. [W-785545]

■ కేవలం 22 లక్షలకే 121 చ॥గ॥ స్థలంలో 620 Sft. తో డబుల్ బెడ్‌రూమ్ హౌజ్ అమ్మబడును. (With Furniture) Cont: 9573689941. [M-9472]

SERVICES

యువత మేలుకో
■గత 10 సం॥ల నుండి మన బతుకులు నాశనం చేసిన వారిని ఓడిద్దాం. మహిళలకు 50% సీట్లు. మనం కలిస్తే తక్కువ డబ్బుతో రాజకీయం "మా తెలంగాణ పార్టీ" వివరిస్తుంది. Whatsapp: 8790476388. [H-780801]

WANTED
■మా ఆఫీస్‌లో పనిచేయుటకు కలెక్షన్ బాయ్ కావలెను. వయస్సు: 20 సం॥ల నుండి 35 సం॥ల వరకు మాత్రమే. వరంగల్ లోకల్ వారు మాత్రమే. సంప్ర॥ 9849713398, 9652284679. [W-785577]

■HYD లోని ఇంటర్ నెట్ సంస్థలో Cable work చేయుటకు వర్కర్స్ కావలెను. జీ॥ 9000/-& ఫ్రీ భోజనం + ఉచిత వసతి సౌకర్యం. No Qualification సంప్ర॥ సెల్: 9030555366. [W-785568]

■ఆదిత్య ITI Station Ghanpur లో Trade Instructors గా పనిచేయుటకు Electrical and Mechanical B. Tech or Diploma చేసిన వారు కావలెను. సెల్ నెం: 9391180737, 8374650070. [W-785572]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

■ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786366]

■మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 9573633520, 9059633520. [M-1221302]

■మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000– 20,000/– వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర: 8019995348. [G-786359]

■హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 16K–18K, ఏజెంట్ కమిషన్ 6K. ఫోన్:9640258899. [H-793430]

WANTED TEACHERS
■Wanted to teach Phy./ Chem., Computers. Pri-Primary and Upper Primary teachers English Fluence is must. Contact: RCCS (EM), Sangem, WGL. 9959876292. [W-785574]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 260/-రూ॥ అదనపు లైను 60/- రూ॥లు మాత్రమే 5% GST అదనము

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ 9010144453
వరంగల్ 9705748198
నర్సంపేట 9010144453
జనగామ 9951602871
మహబూబాబాద్ 9010144453
జయశంకర్ భూపాలపల్లి 9705748198

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ.. ఇద్దరి మృతి



ఘటనాస్థలంలో పడిఉన్న మృతదేహాలు, ధ్వంసమైన వాహనాలు

ఎల్కతుర్తి: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యాపూర్ గ్రామ శివారులో శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మాణిక్యాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి నిరంజన్(35), గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన గట్టు గోపి(30) కావేరి సీడ్స్ సూపర్ వైజర్‌గా పనిచేస్తున్నాడు. ఒకరు ద్విచక్రవాహనంపై మాణిక్యాపూర్ నుంచి హుజూరాబాద్ వైపు వెళ్తుండగా మరొకరు హుజూరాబాద్ వైపు నుంచి మాణిక్యాపూర్ వైపు వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు. బైక్‌పై కూర్చున్న మరో వ్యక్తి రామస్వామికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాలను హుజూరాబాద్ మార్చురీకి తరలించినట్లు సీఐ వెల్లడించారు. ఆయన వెంట ఎస్సైలు మహేందర్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

పండుగకు వస్తుండగా ప్రమాదం

● రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

జనగామ రూరల్: దుర్గమ్మ పండుగకు వస్తుండగా బైక్ చెట్టుకు ఢీకొని వ్యక్తి గాయపడి మృతిచెందిన ఘటన శుక్రవారం మండలంలోని వడ్లకొండ మూల మలుపు వద్ద చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. భువనగిరికి చెందిన చిన్నగాని ప్రశాంత్ (26) హైదరాబాద్‌లో పెయింటింగ్ కంపెనీలో పని చేస్తున్నాడు. గురువారం నర్మెట మండలంలోని మచ్చుపహాడ్ గ్రామంలో దుర్గమ్మ పండుగకు బంధువుల ఇంటికి బైక్‌పై వెళ్తుండగా.. వడ్లకొండలో ఓ మూల మలుపువద్ద చెట్టుకు బైక్ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. ఈక్రమంలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ప్రశాంత్‌కు రెండేళ్ల కుమారుడు, భార్య కల్పన ఉన్నారు. కాగా, కల్పన ప్రస్తుతం 8 నెలల గర్భిణి. భర్త మృతితో కల్పన రోధనలు మిన్నంటాయి.

చికిత్స పొందుతున్న యువకుడు..



సతీష్(ఫైల్)

మంగపేట: ములుగు జిల్లా మంగపేట మండలంలోని తిమ్మంపేట బోరునర్సాపురం గ్రామాల మధ్య ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని కారు వెనుక నుంచి ఢీకొట్టిన ఘటనలో గాయపడిన అన్నారపు సతీష్(25) వరంగల్‌లోని ఓ ప్రైయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మండలంలోని అబ్బాయిగూడెం గ్రామానికి చెందిన అన్నారపు సతీష్ ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన మాటూరి లక్ష్మయ్యతో కలిసి తన ద్విచక్రవాహనంపై మంగపేటకు వెళ్తుండగా మణుగూరు వైపు నుంచి వచ్చిన గుర్తు తెలియని కారు వెనుక నుంచి ఢీకొట్టిన విషయం విదితమే. ఈక్రమంలో వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శుభ కార్యాలకు బ్యాండ్ వాయిద్య కళాకారుడిగా పనిచేస్తున్న అందరితో కలివిడిగా ఉండే సతీష్ మృతి చెందడంతో గ్రామంలో విషాదం అలుముకుంది.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



సదానందం(ఫైల్)

చెన్నారావుపేట: విద్యుదాఘాంతో ఒకరు మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్సై తోట మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. పైసా సదానందం(37) నెక్కొండ మండల కేంద్రంలోని రైల్వే గోదాంలోహమాలీ పని చేస్తు జీవనం సాగిస్తున్నాడు. ఉదయం తన ఇంటి వద్ద స్నానానికి వెలుతున్న క్రమంలో బట్టలు ఆరవేయడానికి కట్టిన ఇనుప తీగకు చీమలు పారుతుండటంతో దులుపుతున్నాడు. కాగా, సర్వీస్ వైర్ తీగకు తగిలి ఉండటం గమనించకపోవడంతో ఇనుప తీగ కాళ్లకు చుట్టుకుంది. దీంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురయ్యాడు. కుటుంబ సభ్యులు గమనించి నర్సంపేటలోని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందిన్నట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య శోభ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సదానందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి



సునీత (ఫైల్)

చెన్నారావుపేట: అనుమానాస్పదస్థితిలో వివాహిత మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని లింగగిరిలో శుక్రవారం వెలుగు చూసింది. ఎస్సై తోట మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం పర్వతగిరి మండలం చింత నెక్కొండకు చెందిన పల్లెబోయిన వీరయ్య కూతురు సునీత (40)ని లింగగిరి గ్రామానికి చెందిన బాల్నె కుమారస్వామికి ఇచ్చి 15సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు. ఈక్రమంలో బుధవారం రాత్రి భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఉదయం లేచి చూడగా సునిత ఇంట్లోనే స్పృహ లేకుండా పడి ఉంది. వెంటనే కుటుంబ సభ్యులు స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ వైద్యుడిని సంప్రదించారు. ఆమెకు బీపీ పెరుగుతుందని వెంటనే ఆస్పత్రికి తరలించాలని ఆర్ఎంపీ సూచించాడు. ఈక్రమంలో నర్సంపేటలోని ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. ఇదిలాఉండగా.. తన కూతురు మృతిపై అనుమానం ఉందని, భర్త కుమారస్వామి కొట్టడంతో చనిపోయిందని మృతురాలి తండ్రి వీరయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాలిసెట్‌లో షైన్ విద్యార్థికి ఫస్ట్‌ర్యాంక్



ఆకాశ్‌ను అభినందిస్తున్న షైన్ విద్యాసంస్థల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు

హసన్‌పర్తి: పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో షైన్ రెసిడెన్షియన్ స్కూల్, హసన్‌పర్తి విద్యార్థి సీ.హెచ్.ఆకాష్ 116 మార్కులతో రాష్ట స్థాయి ఫస్ట్ ర్యాంకు సాధించాడు. జయశంకర్ భూపాలపల్లికి చెందిన ఆకాష్ షైన్ రెసిడెన్షియల్ స్కూల్, హసన్‌పర్తి బ్రాంచీలో మూడో తరగతినుంచి పదో తరగతి వరకు అభ్యసించినట్లు షైన్ విద్యాసంస్థల చైర్మన్ ఎం.కుమార్‌యాదవ్, డైరెక్టర్ జక్కుల శ్రీనివాస్‌లు శుక్రవారం తెలిపారు. ఇటీవల విడుదలైన పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఆకాష్ 10/10 జీపీఏ సాధించడంతోపాటు, ప్రస్తుతం పాలిసెట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచడంపై హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల అత్యుత్తమ విద్యాప్రమాణాలకు పాలిసెట్ ర్యాంకు కొలమానంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆకాష్‌ను షైన్ విద్యాసంస్థల చైర్మన్ కుమార్ యాదవ్, డైరెక్టర్‌లు జక్కుల శ్రీనివాస్, పి.రాజేందర్ కుమార్, రమ, ప్రిన్సిపాల్ కవితారాణి అభినందించారు.

ఎంసెట్, పాలిసెట్‌లో టెమ్రిస్ విద్యార్థుల ప్రతిభ



బి.అనూష



సయ్యద్ నవీద్ ముజమిల్

న్యూశాయంపేట: ఎంసెట్ ఫలితాల్లో వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధి మైనారిటీ గురుకులాల సంస్థ (టెమ్రిస్) విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. హనుమకొండ జిల్లా పరిధి హనుమకొండ(జీ1) గురుకులం విద్యార్థిని బి.అనూష అగ్రికల్చరల్ అండ్ మెడిసిన్‌లో 3,519వ ర్యాంకు, ఇంజనీరింగ్ విభాగంలో వరంగల్ జిల్లా రంగశాయిపేట శి వారు వరంగల్(బి1) మైనారిటీ బాలుర గురుకులం విద్యార్థి సయ్యద్ నవీద్ ముజమిల్(6,954) ర్యాంకు సాధించి సత్తా చాటారు. రాష్ట స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను టీఎస్ మేసా రాష్ట అధ్యక్ష, ప్ర ధాన కార్యదర్శులు మహ్మద్ ఫారూఖ్‌హుస్సేన్, తోఫిఖుర్ రహామాన్‌లతో పాటు ప్రిన్సిపాళ్లు జి.భిక్షపతి, నీరజారెడ్డిలు అభినందించారు.